ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
గురువారం 6, ఆగస్టు 2026 www.prajajyothinews.com పేజీలు :10

## గంభీరవుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. మహేష్ బి గీతే





- ఎగువ మానేరు పరిసర ప్రాంతాల రైతులు , ప్రజలకు తెలియజేయాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఎగువ మా ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితె

# అధికారులు.. అప్రమత్తంగా ఉండాలి

గంభిరావుపేట, ఆగస్టు 5(ప్రజా జ్యోతి) ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద నీటి పారుదల, రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభిరావుపేట మండలం నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం, ఎగువ నుంచి వరద తదితర అంశాలపై జిల్లా నీటి పారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఎగువ మానేరు ప్రాజెక్ట్ లోకి ప్రస్తుతం కూడవెలి

## సాగునీరు, ఎరువుల ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది

-అధిక యూరియా, డీఏపీ వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి
-రైతులకు శాస్త్రీయ సాగు విధానాలపై విస్తృత అవగాహన కల్పించాలి
-ఎస్సారెస్పీ కాలువలకు వెంటనే బుష్ క్లియరెన్స్ పనులు చేపట్టాలి
-మహారాష్ట్ర ప్రాజెక్టులు 80 శాతం నిండాయి.. త్వరలోనే ఎస్సారెస్పీ కాలువల్లో నీటి విడుదల ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



## ఎస్.ఆర్.ఆర్.డి.ఎంప్లాయిస్,యూనియన్ ఆషాఢబోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ,ఆగస్టు,5:ప్రజాజ్యోతి.ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్, వివిధ కులసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా



## సెల్యులైటిస్‌పై జిల్లా వైద్యశాఖ ఫోకస్

- ప్రజాజ్యోతి కథనంతో స్పందించిన జిల్లా వైద్యాధికారులు
- ఇంటింటి సర్వే.. బాధితుల నుంచి రక్త నమూనాల సేకరణ

కథలాపూర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి): తాండ్రియాల్ గ్రామంలో సెల్యులిటైస్ వ్యాధి కలకలం రేపుతున్న నేపథ్యంలో 'వణుకు పుట్టిస్తున్న సెల్యులిటైస్ వ్యాధి' అనే శీర్షిక ప్రజాజ్యోతి దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా వైద్యారోగ్య శాఖ స్పందించింది. బుధవారం



# ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం :ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి,ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రగతి వివరాలను సంబంధిత శాఖ అధికారుల ద్వారా తెలుసుకుంటూ క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహవినియోగాలకు ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు అందించామని వివరించారు. మల్లన్నపల్లి, గుమ్లాపూర్ గ్రామాలలో తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నందున ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని, అలాగే ఈ గ్రామాలలో చాలా మంది భూమి ఉండి పట్టాలు లేక వ్యవసాయం చేసుకుంటున్న రైతులు యాప్ ద్వారా యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారని ప్యాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పలువురు సర్పంచ్ లు ఆయా గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న జీపీ,వివో బిల్డింగ్ లు, రోడ్లు మంజూరు పూర్తి చేయాలని, అవసరమైన గ్రామాలలో కొత్తవి మంజూరి చేయాలని, బస్సు సౌకర్యం లేని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, పేదలకు ఇండ్లు, గృహవినియోగదారులకు గృహజ్యోతి వర్తింపజేయాలనీ కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని, అన్ని పనులకు నిధులు మంజూరి చేశామని పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని వెల్లడించారు. వరద కాలువ నుంచి ఓ టీ ల ద్వారా గ్రామాలకు నీళ్లు అందించే పనులు త్వరలో పూర్తి చేసి ప్రజల తాగు నీటికి, రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అంతకు ముందు 15 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, ప్రమాద వశాత్తు మరణించిన రెండు రైతు కుటుంబాలకు ఐదు లక్షల చొప్పున ప్రమాద భీమా ప్రోసీడింగ్ లు అందజేశారు. తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, ప్యాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, తహసీల్దార్ నవీన్ కుమార్, పలు గ్రామాల సర్పంచ్ లు, ఏ ఓ మమత, హార్టికల్చర్ అధికారి స్వాతి, విద్యుత్ ఏఈ లు చంద్రయ్య, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎగువ మానేరును సందర్శించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి



**గంభీరావుపేట ఆగస్టు 5 (ప్రజా జ్యోతి);** కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పార్టీ అని, సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నాడని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి బుధవారం గంభీరావుపేట మండలం ఎగువ మానేరును సందర్శించి అన్నారు. రైతు సంక్షేమం కోసం వర్షాలు పడాలని సీఎం రేవంత్ రెడ్డి, వరుణ యాగాలు నిర్వహించారని , అందులో భాగంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ లో కూడా వరుణ యాగం నిర్వహించారని అన్నారు. వర్ణయాగం నిర్వహించినప్పటి నుండి తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. ఎగువ మానేరు ఎప్పుడు నిండుతుంది అని ఎదురు చూసామని, ఈ వర్షాలకు ఎగువ మానేరు నిండుకుండలా మారిందని అన్నారు. ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలనకు ఇవాళ చరమగీతం పాడాలి, చరమగీతం పాడాలని చెప్పి అనేక రకాలైన పూజలు చేసిర్రని పేపర్లలో చూస్తున్నాం, వాళ్ళు ఏం పూజలు చేసిర్రో మాకు తెలవదని,?కానీ, ఒకటి... ప్రజల దీవెనలు మాత్రం సి ఏం రేవంత్ రెడ్డి పైన, కాంగ్రెస్ పార్టీపైన ఉంది కాబట్టి, ఇవాళ వాళ్ళ పూజలన్నింటికీ కూడా వాళ్ళ మొకాలపైన కొట్టినట్టు ఇవాళ వరుణుడు కరుణించి, వర్షాలు కురుస్తున్నాయని, ఇది కాంగ్రెస్ ప్రజా పరిపాలనకు, ప్రజా సంక్షేమ పాలనకు అండగా నిలబడ్డాడన్న దానికి నిదర్శనం అని అన్నారు . ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యాసంగి పంటలు పండాలని చెప్పి ఎప్పుడు కూడా మల్లన్న సాగర్ నుంచి ప్రతిసారి నీళ్ళు మనం ఎగువ మానేరు లోకి తీసుకుంటు న్నామని,.పోయినసారి కూడా 0.75 టిఎంసిల నీళ్ళను నింపుకున్నా మని,అంతకుముందు సంవత్సరం కూడా 0.75 టిఎంసిలను మనం మళ్ళీ మల్లన్న సాగర్ నుంచి తెచ్చుకున్నామని,అందుకే ఇవాళ నిలువ 0.75 టిఎంసి ఉన్నది కాబట్టే ఇవాళ ఈ ప్రాజెక్ట్ తొందరగా నిండిందని అన్నారు .కేవలం మాయ మాటలు చెప్తూ ఈ ప్రాంతాన్ని ఎండబెట్టి, కేవలం రాజకీయ లబ్ధి పొందడానికే ఇవాళ , బిఆర్ఎస్ పార్టీ నీ,ఇక్కడ స్థానికంగా ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ నేను ముఖ్యమంత్రి తరువాత ముఖ్యమంత్రిని, నేనే కాబోయే ముఖ్యమంత్రిని' అని చెప్పి ఉత్తర ప్రగల్భాలు పలికాడనిఅన్నారు. ప్రజల మీద ధ్యాస లేదు, గెలిపించిన ప్రాంతం మీద ధ్యాస లేదు,తొమ్మిదవ ప్రాజెక్టును ఎక్కడ వేసిన గొంగళి అక్కడే పండబెట్టినాడనీ, 9వ ప్యాకేజీ పూర్తి చేసినట్లయితే ఇవాళ ఎగువ మానేరు జలకళతో ఎప్పుడో కలకలలాడేది, సింగసముద్రం పారేది, వీర్నపల్లి మండలం సస్యశ్యామలమయే ్యది,ఇవన్నీ కూడా పక్కన పెట్టి కేవలం గాలి మాటలు చెపుడే తప్ప చేసింది ఈ ప్రాంతానికి శూన్యం అని అన్నారు. ఇప్పటికీ కూడా బీఆర్ఎస్ వాళ్ళు చేస్తున్నది ఏందంటే, ఎక్కడైనా నెగెటివ్ జరిగితే చిన్న చిన్న పొరపాట్లు, ప్రకృతి వైపరీత్యాల వల్లనో, కొంతమంది అధికారుల వల్లనో, ఇంకొన్ని పరిస్థితుల్లోనో ఏదైనా వైపరీత్యం జరిగితే దాని నుంచి లబ్ధి పొందాలనే ఒక కుటిల ఆశతోనే ఉన్నారు తప్ప,ప్రజలకు సేవ చేసి గానీ, ప్రజల యొక్క మన్ననలను పొంది గానీ మేము మళ్ళీ అధికార ంలోకి వస్తాం అని కాదని అన్నారు . మీ కలలన్నీ కూడాకల్లలైపోం౦- ౦నాయని,వరుణుడు కరుణించిండు. కాంగ్రెస్ పార్టీ అంటే రైతుల కు అండగా ఉంటది, రైతుల ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీ పైన ఉంటాయి అని చెప్పి ఇవాళ దీని ద్వారా తేటతెల్లమైందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తప ాసీల్దార్ మారుతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర నాయకులు ఫర్ష హనుమాన్లు, మాజీ మండలాధ్యక్షుడు హమీద్, తో పాటు పలువురు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్.ఆర్.డి.ఎంప్లాయిస్,యూనియన్ ఆషాఢబోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ,ఆగస్టు,5:ప్రజాజ్యోతి.** ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ అమ్మవారి కటాక్షంతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాలు సమాజంలో ఐక్యతను,ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి బట్టల పంపిణీ

**– సర్పంచ్ రేకుల జ్యోతి రఘు**



కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .గంగారం గ్రామంలో ని. గ్రామపంచాయతీ కార్యాలయంలోని. సిబ్బందికి. సర్పంచ్ రేకుల జ్యోతి రఘు. బుధవారం రోజున బట్టలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో సెక్రెటరీ షాబుద్దీన్. ఉపసర్పంచ్ మేడి అశోక్. వార్డు సభ్యులు. మిరియాల మల్లే సు. చిక్కుల వంశీ. బొజ్జ పద్మ .గుడ్ల మమత. ముస్కేస్రవంతి . ఆవుల సునీత . చెంచాల వనిత. ముసుకు అంజయ్య. తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి. ప్రత్యేక కృషి

**– విప్పు చింతకుంట విజయ రమణారావు**



కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి .ప్రభుత్వశీ ప్రత్యేక చూపుతూ కోట్లాది రూపాయల .నిధులు వెచ్చిస్తుందని పెద్దపల్లి శాసనసభ్యులు. ప్రభుత్వ విప్పు చింతకుంట విజయరమణారావు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం. ఊసన్నపల్లె గ్రామాల్లో. నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులను. ఊసన్న పల్లె గ్రామంలో 32 లక్షల నిధులతో నిర్మించిన పాఠశాల భవనాన్ని. కంప్యూటర్ ల్యాబ్ ను. ఆయన బుధవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రా పెల్లి రాముడు. ఎంపీడీవో సురేందర్ .మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ .సర్పంచ్ రేకుల జ్యోతి రఘు. మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగునీరు, ఎరువుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది :

–అధిక యూరియా, డీఏపీ వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి
–రైతులకు శాస్త్రీయ సాగు విధానాలపై విస్తృత అవగాహన కల్పించాలి
–ఎస్సారెస్పీ కాలువలకు వెంటనే బుష్ క్లియరెన్స్ పనులు చేపట్టాలి
–మహారాష్ట్ర ప్రాజెక్టులు 80 శాతం నిండాయి.. త్వరలోనే ఎస్సారెస్పీ కాలువల్లో నీటి విడుదలప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష








సుల్తానాబాద్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి ) రైతులకు సాగునీరు, ఎరువుల సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు అధ్యక్షతనను నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ రైతులు అవసరానికి మించి యూరియా, డీఏపీ ఎరువులను వినియోగించడం వల్ల భూముల సారవంతత క్రమంగా తగ్గిపోతుందని అన్నారు. గతంలో ఎకరానికి అర బస్తా యూరియా కూడా వినియోగించేవారు కాదని, ప్రస్తుతం అధిక దిగుబడుల ఆశతో విచక్షణారహితంగా ఎరువులు వాడడం భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తుందని తెలిపారు. గ్రామాల్లో సర్పంచులు, వ్యవసాయ అధికారులు రైతులకు సమతుల్య ఎరువుల వినియోగం, భూసార పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

**సేంద్రియ వ్యవసాయం -- శాస్త్రీయ సాగుకు ప్రాధాన్యం**

సేంద్రియ వ్యవసాయ పద్ధతులను రైతులు మరింతగా అనుసరించాలని ప్రభుత్వ విప్ కోరారు. రైతు వేదికల ద్వారా ఆధునిక సాగు విధానాలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత యాసంగి సీజన్‌లో యాప్ ఆధారిత యూరియా సరఫరా విధానం అమలు చేయడంతో ఎరువుల వినియోగం క్రమబద్ధీకరించబడిందని, భూముల సారం మెరుగుపడి ఎకరానికి 30 నుంచి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి నమోదైందని గుర్తు చేశారు.

**త్వరలోనే కాలువల్లో నీటి విడుదల**

ప్రస్తుతం కరువు పరిస్థితులు ఉన్నప్పటికీ ఎస్సారెస్పీకి నీరు క్రమంగా చేరుతోందని తెలిపారు. మహారాష్ట్రలోని ప్రాజెక్టులు ఇప్పటికే 80 శాతానికి పైగా నిండాయని, తెలంగాణకు సాగునీటి విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు.

ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే ఎస్సారెస్పీ కాలువల్లో నీటి విడుదల జరిగేలా చర్యలు తీసుకుంటామని, ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందేలా తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**కాలువల బుష్ క్లియరెన్స్ వెంటనే పూర్తి చేయాలి**

ఎస్సారెస్పీ ప్రధాన, ఉప కాలువల్లో నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా అన్ని కాలువలకు వెంటనే బుష్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటి విడుదలకు ముందే కాలువలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు.

**రైతులకు ఎల్లప్పుడూ ప్రభుత్వం అండగా ఉంటుంది**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత అని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సలహాలు, సేవలు అందించాలని సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో పాటు గతంలో కాలువల ద్వారా చెరువులు నింపడం వల్ల భూగర్భ జలాల పరిస్థితి మెరుగుపడిందని తెలిపారు. రాబోయే యాసంగి సీజన్‌కు కూడా సమృద్ధిగా సాగునీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఎస్సారెస్పీ ప్రధాన, ఉప కాలువల్లో నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా వెంటనే బుష్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాలువల శుభ్రత పనులపై సాగునీటి శాఖ అధికారులతో తక్షణమే సమన్వయ సమావేశం నిర్వహించి, పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. నీటి విడుదలకు ముందే అన్ని కాలువలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి రైతులకు సాగునీరు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటే వెంటనే వాటిని మార్చాలని, రైతులు, గృహ వినియోగదారులు, పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందేలా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, తహసిల్దార్ బషీరుద్దీన్, డి.ఎల్.పి.ఓ. దేవకీదేవి, మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు సింగిల్ విండో చైర్మన్లు, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ మరమ్మతు పూర్తి.. నేటి నుంచి నీటి సరఫరా



సుల్తానాబాద్, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి): పట్టణంలో రోడ్డు విస్తరణ, అమృత్ పైప్‌లైన్ పనుల సందర్భంగా గట్టేపల్లి ప్రధాన పైప్‌లైన్ దెబ్బతినడంతో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్ టి. రమేష్ పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన లీకేజీని మరమ్మతు చేశారు. దీంతో గురువారం నుంచి పట్టణంలో యథా విధిగా మంచినీటి సరఫరా పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపా రు. శివా లయం సమీపంలో వాహనాల రద్దీ కారణంగా ప్రమాదాలు జరగ కుండా ఉండేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ప్లాస్టిక్ స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో కమిషనర్ టి. రమేష్, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు గాజుల రాయమల్లయ్య, ఊట్ల వరప్రదీప్, సిద్ధ తిరుపతి, తొర్రికొండ ప్రభాకర్ పాల్గొన్నారు.

## గుడాటిపల్లెలో తల్లిపాలు వారోత్సవాలు సర్పంచ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



శంకరపట్నం ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లాశంకరపట్నం మండలంలో గుడాటిపల్లి గ్రామంలోప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా గుడాట్ పల్లె గ్రామంలో సర్పంచ్ అనూష భాస్కర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్, చాచీవీ గర్భిణీలు, బాలింతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో తల్లిపాలే సంపూర్ణ ఆహారం పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలి సర్పంచ్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మొదటి 6 నెలల వరకు తల్లిపాలే సరిపోతాయి. బాటిల్ ఫీడ్ వల్ల బిడ్డలకు రోగాలు వస్తాయి. ప్రతి తల్లి తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలి. ప్రభుత్వం అందించే పోషకాహారం, ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారుమాటాడుతూ తల్లిపాలలో రోగనిరోధక శక్తి ఉంటుంది. బిడ్డకు పోషకాలు, తల్లికి క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. 6 నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలి అని వివరించారు. ఈ సందర్భంగా గర్భిణిలకు, బాలింతలకు పండ్లు, పాలు, పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఉత్తమంగా తల్లిపాలు ఇస్తున్న తల్లులను సర్పంచ్ సన్మానించారు. అంగన్‌వాడీ టీచర్ సునీత పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేసి 6 నెలల తర్వాత ఇవ్వాల్సిన ఆహారం గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనూష భాస్కర్ ఉపసర్పంచ్ సుభాష్ రెడ్డి, వార్డు సభ్యులు కొంపల్లి ప్రమీల మామిడి గణపతి కుంట రామ అంగన్వాడి టీచర్ సునీత ఆశా వర్కర్లు కొంపెల్లి లక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను అవమానించే వ్యాఖ్యలు సరికావు

## -. బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలి: కాంగ్రెస్



**ముస్తాబాద్, ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవనానికి వేసిన రంగుల అంశాన్ని రాజకీయ వివాదంగా మార్చడం దురదృష్టకరమని అన్నారు. జాతీయ త్రివర్ణ పతాకంలోని రంగులను పాకిస్తాన్‌తో పోల్చడం దేశభక్తి కాదని, అలాంటి వ్యాఖ్యలు జాతీయ జెండాను అవమానించినట్లేనని విమర్శించారు. బీజేపీ నాయకులు అభివృద్ధి అంశాలపై మాట్లాడకుండా మత విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. తమ కండువాల్లో కూడా ఆకుపచ్చ రంగు ఉందని, నిజంగా అభ్యంతరం ఉంటే ముందుగా ఆ రంగును తొలగించాలని సవాల్ విసిరాం ు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నందుకు కాంగ్రెస్‌ను దేశద్రోహులుగా చిత్రీకరించడం తగదని అన్నారు. త్రివర్ణ పతాకాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీజేపీ జిల్లా, మండల అధ్యక్షులపై సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్రంగా ప్రతిస్పం దిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తాజా మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, ఆరుట్ల మహేష్ రెడ్డి, వార్డు సభ్యులు రంజాన్ నరేష్, లీగల్ సెల్ కన్వీనర్ సారుగు రాకేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోవర్ధన్, కొండాపూర్ యారటి కరుణాకర్, బండి శ్రీకాంత్, చాకలి బాబు, ఏద్దెండి మహేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు భాను, సారుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంభీరవుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. మహేష్ బి గీతే



**గంభీరావుపేట ఆగస్టు 5 (ప్రజా జ్యోతి);** జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో బుధవారం గంభీరవుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు, నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించడంతో పాటు స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు డయల్ 100 స్థానంలో ఈరోజు నుంచి అమల్లోకి వచ్చిన డయల్ 112 అత్యవసర సేవలపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ అత్యవసర సమయంలో డయల్ 112ను వినియోగించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, ప్రజలకు భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని కావున సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలో గంజాయి, డ్రగ్స్, నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్పి గారి వెంట సి. ఐ వెంకటేష్, ఎస్. ఐ శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.



# ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపర్చాలి

**– పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సుల్తానాబాద్, ఆగస్టు 5: (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన ఓపీ, ప్రసూతి విభాగం, ల్యాబ్, ఫార్మసీ, వార్డులను పరిశీలించారు. ఓపీ, ప్రభుత్వ ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రతి గర్భిణిని క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, మందుల లభ్యత, అత్యవసర సేవల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోగులకు మర్యాదపూర్వక సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం పెంచేలా పనిచేయాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత వైద్యాధికారులు పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు వినతి



**చొప్పదండి, ఆగస్టు 5(ప్రజాజ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలో తెలంగాణ వీరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గౌడ సంఘం, గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాలు అందజేశారు. పట్టణంలోని ఇప్పనపల్లి హరికిషన్ హైస్కూల్ గేట్ కు ఎదురుగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ముందుగా చొప్పదండి ఎంపీడీవో కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ కే .నాగరాజు లకు కూడా వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనుల్లో భాగంగా పట్టణ సుందరీకరణతో పాటు చారిత్రక ప్రాముఖ్యత ఉన్న తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శప్రాయమని, భవిష్యత్ తరాలకు ఆయన చరిత్ర తెలిసేలా విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర మల్లేశం గౌడ్, మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమండ్ల గంగయ్య,యువజన సంఘం అధ్యక్షులు బోడిగే సాయికృష్ణ , నాయకులు ముద్దం తిరుపతి, బోడిగే శ్రీనివాస్, బోడిగే వెంకటేష్, బత్తిని శంకరయ్య, యువజన సంఘం సభ్యులు, గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



**కరీంనగర్ క్రైం, ఆగస్టు 5, (ప్రజాజ్యోతి):** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి సూచించారు. ఇరుకుల్ల గ్రామంలోని మైనారిటీ పాఠశాలలో బుధవారం కరీంనగర్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ, ఆన్‌లైన్ మోసాలు, డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు,పాస్‌వర్డ్‌లు,ఓటీపీ వంటి సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. గుర్తుతెలియని లింకులు, సందేశాలు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు. విద్యార్థులు అవసరం లేకుండా మొబైల్ ఫోన్ల వినియోగానికి దూరంగా ఉండాలని,చెడు అలవాట్లకు బానిసలు కాకుండా విద్యపై దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక ,మానసిక,సామాజిక నష్టాలను వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ,చట్టాలను గౌరవించే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,అధ్యాపక బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ 6 వార్డులో ఫాగింగ్ స్ప్రే



సుల్తానాబాద్, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి): పట్టణంలోని ఆరవ వార్డులో దోమల నివారణకు ప్రత్యేక చర్యల్లో భాగంగా బుధవారం ఫాగింగ్ స్ప్రే నిర్వహించినట్లు వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ..

**– సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**



జమ్మికుంట, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి ): జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో బుధవారం హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత--నరేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను ప్రణవ్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత--నరేష్, కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, గుడెపు సారంగపాణి, పోనగంటి మల్లయ్య, పట్టణ మహిళ అధ్యక్షురాలు పూదరి రేణుక – శివ కార్యకర్తలు, కాలనీ ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎగువ మానేరును సందర్శన

-పది వేయిల ఎకరాల సాగు హక్కును భిక్షంగా మార్చింది కేటీఆరే
-ఎగువ మానేరు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు
-సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి.



**గంభీరావుపేట ఆగస్టు 5 (ప్రజా జ్యోతి);** కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పార్టీ అని, సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నాడని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి బుధవారం గంభీరావుపేట మండలం ఎగువ మానేరును సందర్శించి అన్నారు. రైతు సంక్షేమం కోసం వర్షాలు పడాలని సీఎం రేవంత్ రెడ్డి, వరుణ యాగాలు నిర్వహించారని , అందులో భాగంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ లో కూడా వరుణ యాగం నిర్వహించారని అన్నారు. వర్ణయాగం నిర్వహించినప్పటి నుండి తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. ఎగువ మానేరు ఎప్పుడు నిండుతుంది అని ఎదురు చూసామని, ఈ వర్షాలకు ఎగువ మానేరు నిండుకుండలా మారిందని అన్నారు. ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలనకు ఇవాళ చరమగీతం పాడాలి, చరమగీతం పాడాలని చెప్పి అనేక రకాలైన పూజలు చేసిర్రని పేపర్లలో చూస్తున్నాం, వాళ్ళు ఏం పూజలు చేసిర్రో మాకు తెలవదని,?కానీ, ఒకటి... ప్రజల దీవెనలు మాత్రం సి ఏం రేవంత్ రెడ్డి పైన, కాంగ్రెస్ పార్టీపైన ఉంది కాబట్టి, ఇవాళ వాళ్ళ పూజలన్నింటికీ కూడా వాళ్ళ మొకాలపైన కొట్టినట్టు ఇవాళ వరుణుడు కరుణించి, వర్షాలు కురుస్తున్నాయని, ఇది కాంగ్రెస్ ప్రజా పరిపాలనకు, ప్రజా సంక్షేమ పాలనకు అండగా నిలబడ్డాడన్న దానికి నిదర్శనం అని అన్నారు . ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యాసంగి పంటలు పండాలని చెప్పి ఎప్పుడు కూడా మల్లన్న సాగర్ నుంచి ప్రతిసారి నీళ్ళు మనం ఎగువ మానేరు లోకి తీసుకుంటున్నామని,.పోయినసారి కూడా 0.75 టిఎంసిల నీళ్ళను నింపుకున్నామని,అంతకుముందు సంవత్సరం కూడా 0.75 టిఎంసిలను మనం మళ్ళీ మల్లన్న సాగర్ నుంచి తెచ్చుకున్నామని,అందుకే ఇవాళ నిలువ 0.75 టిఎంసి ఉన్నది కాబట్టే ఇవాళ ఈ ప్రాజెక్ట్ తొందరగా నిండిందని అన్నారు .కేవలం మాయ మాటలు చెప్తూ ఈ ప్రాంతాన్ని ఎండబెట్టి, కేవలం రాజకీయ లబ్ధి పొందడానికే ఇవాళ , బిఆర్ఎస్ పార్టీ నీ,ఇక్కడ స్థానికంగా ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ నేను ముఖ్యమంత్రి తరువాత ముఖ్యమంత్రిని, నేనే కాబోయే ముఖ్యమంత్రిని' అని చెప్పి ఉత్తర ప్రగల్భాలు పలికాడనిఅన్నారు. ప్రజల మీద ధ్యాస లేదు, గెలిపించిన ప్రాంతం మీద ధ్యాస లేదు,తొమ్మిదవ ప్రాజెక్టును ఎక్కడ వేసిన గొంగళి అక్కడే పండబెట్టినాడనీ, 9వ ప్యాకేజీ పూర్తి చేసినట్లయితే ఇవాళ ఎగువ మానేరు జలకళతో ఎప్పుడో కలకలలాడేది, సింగసముద్రం పారేది, వీర్నపల్లి మండలం సస్యశ్యామలమయ్యేది,ఇవన్నీ కూడా పక్కన పెట్టి కేవలం గాలి మాటలు చెపుడే తప్ప చేసింది ఈ ప్రాంతానికి శూన్యం అని అన్నారు. ఇప్పటికీ కూడా బీఆర్ఎస్ వాళ్ళు చేస్తున్నది ఏందంటే, ఎక్కడైనా నెగెటివ్ జరిగితే చిన్న చిన్న పొరపాట్లు, ప్రకృతి వైపరీత్యాల వల్లనో, కొంతమంది అధికారుల వల్లనో, ఇంకొన్ని పరిస్థితుల్లోనో ఏదైనా వైపరీత్యం జరిగితే దాని నుంచి లబ్ధి పొందాలనే ఒక కుటిల ఆశతోనే ఉన్నారు తప్ప,ప్రజలకు సేవ చేసి గానీ, ప్రజల యొక్క మన్ననలను పొంది గానీ మేము మళ్ళీ అధికారంలోకి వస్తాం అని కాదని అన్నారు . మీ కలలన్నీ కూడాకల్లలైపోయినాయని,వరుణుడు కరుణించిండు. కాంగ్రెస్ పార్టీ అంటే రైతులకు అండగా ఉంటది, రైతుల ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీ పైన ఉంటాయి అని చెప్పి ఇవాళ దీని ద్వారా తేటతెల్లమైందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర నాయకులు ఫర్ష హనుమాన్లు, మాజీ మండలాధ్యక్షుడు హమీద్, తో పాటు పలువురు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్నాయకులుపాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..




**– బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

జమ్మికుంట, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి ): జమ్మికుంట మండలం మడిపల్లి, సైదాబాద్ గ్రామాల్లో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆదిత్య--అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, హనుమకొండ శ్రీలక్ష్మీనరసింహ లూమినస్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో జరిగిన శిబిరాల్లో 220 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిరుమల--వెంకటేష్, పుప్పాల రాజారం మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గ్రీష్మ, డాక్టర్ తేజస్విని, డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ సమతుల్య ఆహారం, నిత్య వ్యాయామం, తగినంత నీరు తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో 180 గ్రామాల్లో నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, దాదాపు రూ. 2 కోట్ల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘన్ముక్ల మోడల్ స్కూల్‌లో సైబర్ జాగ్రూక్తా దివస్ నిర్వహణ

## – సైబర్ మోసాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు వీణవంక పోలీసుల అవగాహన

**వీణవంక, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి )**వీణవంక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఘన్ముక్ల మోడల్ స్కూల్‌లో బుధవారం సైబర్ జాగ్రూక్తా దివస్ (సైబర్ జాగ్రూక్త దివాస్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు పెరుగుతున్న సైబర్ నేరాలు, వాటి నుంచి రక్షణ పొందే మార్గాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసులు మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలు, ఫేక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, నకిలీ పెట్టుబడి యాప్‌లు, ఫిషింగ్ లింకులు, ఓటీపీ లు, బ్యాంకు ఖాతా వివరాలు అడిగే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించే పెట్టుబడి ప్రకటనలు, అపరిచితుల నుంచి వచ్చే సందేశాలు, అనుమానాస్పద లింకులు, నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్లు, యాప్‌లను నమ్మరాదని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తుల మాటలను నమ్మి ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు పెట్టుబడి పెట్టవద్దని సూచించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని



తెలిపారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే మోసపోయిన డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సురక్షితమైన సోషల్ మీడియా వినియోగం, డిజిటల్ లావాదేవీల్లో పాటించాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచారాన్ని రహస్యంగా ఉంచుకోవాల్సిన అవసరం గురించి అవగాహన కల్పించారు. సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆవుల తిరుపతి మరియు సిబ్బంది విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్స్‌ప్లోరికా పాఠశాలలో ఘనంగా ఎన్‌త్రోన్‌మెంట్ వేడుకలు



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి )**స్థానిక జ్యోతినగర్‌లోని పారమిత ఎక్స్‌ప్లోరికా పాఠశాలలో ఈరోజు విద్యార్థి నాయకుల ఎన్‌త్రోన్‌మెంట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇటీవల పాఠశాలలో ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించిన ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థి ప్రతినిధులు ఈ సందర్భంగా అధికారికంగా తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్ , డిప్యూటీ హెడ్ గర్ల్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే స్కూల్ కౌన్సిల్ హెడ్, స్కూల్ కౌన్సిల్ డిప్యూటీ హెడ్, డిసిప్లిన్ కమిటీ హెడ్, డిసిప్లిన్ కమిటీ డిప్యూటీ హెడ్, ఈవెంట్ కౌన్సిల్ హెడ్, ఈవెంట్ కౌన్సిల్ డిప్యూటీ హెడ్, అకాడమిక్ కౌన్సిల్ హెడ్, అకాడమిక్ కౌన్సిల్ డిప్యూటీ హెడ్ బాధ్యతలను స్వీకరించి విధేయతతో సేవలందిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లలు నాయకత్వ బాధ్యతలు స్వీకరించడాన్ని గర్వంగా వీక్షించారు. ప్రమాణ స్వీకారం అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు మరియు ఇతర కళారూపాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచన, క్రమశిక్షణ, సేవాభావం మరియు ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. నాయకత్వం అనేది పదవితో కాకుండా సేవాభావం, నిజాయితీ మరియు బాధ్యతతో నిరూపించబడుతుందని విద్యార్థులకు సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యార్థి నాయకులను పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందిస్తూ వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనుకర్ రావు, వి. యు. యం. ప్రసాద్, రశ్మిత, వినోద్ రావు, రాకేశ్, ప్రసూన, ప్రాచీ గార్లు, ప్రధానోపాధ్యాయురాలు శర్మిష్ట గారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వోక్స్ పాప్ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని వోక్స్ పాప్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో తెలంగాణ సాంప్రదాయ పండుగ బోనాల వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. పాఠశాల కరస్పాండెంట్ సామల ప్రతాప్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రమణారెడ్డి, డైరెక్టర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,



యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పాఠశాల నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రైతులకు యూరియా ఇబ్బందులు ఉంటే సమాచారం ఇవ్వండి

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజూరాబాద్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** హుజూరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముందు ఇటీవల మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం గ్రామాల్లో పంటల పరిస్థితి, సాగునీటి సమస్యలు, రైతులకు యూరియా అందుబాటుపై నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో రైతులకు ముఖ్యంగా యూరియా కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు సభ్యత్వ నమోదు, బూత్ స్థాయి కార్యకలాపాలను వేగవంతం చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి ఉందని, బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం

## – విద్యార్థులకు అండగా సురక్ష మల్టీస్పెషాలిటీ హాస్పిటల్



**జమ్మికుంట, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి ):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. సురక్ష మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ యాజమాన్యం డా. కె. తిరుపతి, డా. కె. స్వర్ణలత సహకారంతో ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని విద్యపై మరింత దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. వరుసగా మూడో ఏడాది ఈ పథకం కొనసాగడం ఆనందంగా ఉందన్నారు. గత రెండేళ్లుగా సహకరించిన దాతలు, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం వల్ల విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు కళాశాలలో అడ్మిషన్లు కూడా గణనీయంగా పెరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. ఓదెలు కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ డా. కె. రాజేంద్రం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**గంభీరావుపేటఆగస్టు05(ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ అంగన్వాడి సెంటర్లో బుధవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారాం, ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమంలో మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిస్తారని వారన్నారు అధికారులు చెప్పిన సూచనలు పాటించి బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు, 6నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అలాగే అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. మండల సూపర్వైజర్ కళావతి అంగన్వాడి టీచర్ త్రివేణి కమల లావణ్య మరియు అంగన్వాడి టీచర్లు మహిళలు పాల్గొన్నారు.

## వీణవంక అభివృద్ధిపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సమీక్ష



**వీణవంక, ఆగస్టు 5 ( ప్రజాజ్యోతి )** వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. వ్యవసాయం, మిషన్ భగీరథ, విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. సమావేశంలో అధికారుల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, పూర్తి సమాచారంతో సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని, ఇసుక క్వారీలతో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా సాగునీరు అందించడం, కల్వల ప్రాజెక్టు పనులు ప్రారంభించడం, పామాయిల్ సాగును ప్రోత్సహించడం, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో ఆర్వీ ప్రకాష్, తహసీల్దార్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# పోతుగల్ గర్ల్స్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్

**ముస్తాబాద్, ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల (గర్ల్స్ హైస్కూల్)లో విద్యార్థినులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, పౌష్టికాహారం వంటి అంశాలను స్వయంగా తనిఖీ చేస్తూ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వంటగదిని పరిశీలించి అక్కడ పాటిస్తున్న పరిశుభ్రత ప్రమాణాలు, భోజనం తయారీలో ఉపయోగిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానం, వంట ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించి, ఆహారం రుచి మరియు నాణ్యతను తెలుసుకునేందుకు వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి శుభ్రమైన, నాణ్యమైన, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యమే వారి విద్యాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. భోజనం తయారీలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరిశు



భ్రత పాటిస్తూ, సమయానికి వేడివేడిగా విద్యార్థులకు అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు, వంట సిబ్బంది, ఉపాధ్యాయులను కోరారు. "మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి బిడ్డ ఆరోగ్యం, విద్యాభివృద్ధి పట్ల గ్రామపంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. పిల్లలకు నాణ్యమైన ఆహారం, మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తాం" అని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, మధ్యాహ్న భోజన సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

### –శిశువుకు ముర్రిపాలే తొలి అమృతం, అంగన్వాడీ కేం ద్రంలో ప్రత్యేక అవగాహన సదస్సు

**వేములవాడ,ఆగస్టు,5:ప్రజాజ్యోతి.**వేములవాడ పట్టణం 26వార్డ్ ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. 26వ వార్డ్ కౌన్సిలర్ మామిండ్ల అమర్ష ముఖ్య అతిదిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు గర్భిణులు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యత, పోషకాహార అవసరం, శిశు సంరక్షణ చర్యల పైవిస్తృతఅవగాప ానకల్పించారు. సమావేశంల ోకౌన్సిలర్,వ ామిండ్ల.అమర్శ మాట్లాడుతూ ,ఆరోగ్యవంతమైన తరానికితల్లిపాలే తొలిఅడుగుఅనిస్పష్టంచేశారు. ప్రసవం జరిగిన వెంటనే,పుట్టిన గంటలోనే శిశువుకుముర్రిపాలు పట్టించడం ఎంతోఅవసరమని, అవి బిడ్డకు తొలి రోగనిరోధక శ క్తినిఅందించ ేఅమృతంలాంటివని పేర్కొన్నారు. మొదటి ఆరు నెలల పాటు శిశువుకు కేవలం తల్లిపాలుమాత్రమేఅందిం చాలని,ఆతర్వాతే వైద్యులసూ చనల మేరకుఇతరఅదనపు పోషకాహారాన్నిప్రార ంభించాల నిసూచించారు.



గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా గుడ్లు, పాలు, ఆకుకూరలువంటిపోషకాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత ని వారించబడి, తల్లి ఆరోగ్యంతో పాటు శిశువుఎదుగుదలకూడా మెరుగ్గా ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగ న్వాడీ కేంద్రాల ద్వారా అంది స్తున్న పోషకాహార పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డ్ లోని చిన్నారులందరూ ఆరో గ్యంగా ఎదిగేలా తల్లిదండ్రులు సమయానికిటీకాలువే యించాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ,అంగన్వాడి టీచర్,భారతి, ఆయమ ్మ,ఆశాకార్యకర్త, గర్భిణులు,బాలింతలువార్డ్ ప్ర జలు పాల్గొన్నారు.

# నేనూ జవహర్ నవోదయ పూర్వ విద్యార్థినే !

### – అడిషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే




**చొప్పదండి, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** తానూ జవహర్ నవోదయ విద్యార్థిని నేనని, సోలాపూర్ జవహర్ నవోదయ విద్యాలయం పూర్వ విద్యార్థిని అని జిల్లా అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు) డాక్టర్ అశ్విని తానాజీ వాకడే చెప్పారు. చొప్పదండిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో బుధవారం నవోదయ విద్యాలయ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించాలని, విద్యాలయం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ కే.బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యతను, జవహర్ నవోదయ విద్యాలయంలోని విద్యా విధానం విశిష్టతను వివరించారు. జిల్లాలో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష 2027 కోసం, ఆగస్టు 7వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాజీవ్ గాంధీ, పి.వి. నరసింహారావు చిత్రపటాలకు నివాళులర్పించారు. సీబీఎస్సీ 10, 12వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు అందజేసి అభినందించారు. ఈ వేడుకల్లో ఎంపీ ప్రతినిధి ఎన్. నరోత్తం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తహసిల్దార్ నవీన్ కుమార్, మాజీ జెడ్పిటిసి సాంబయ్య, మాజీ ఎంపీపీ కృష్ణ హరి, పూర్వ విద్యార్థులు, పి టి సి సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-ఎగువ మానేరు పరిసర ప్రాంతాల రైతులు, ప్రజలకు తెలియజేయాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ఎగువ మా ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితె**



**గంభీరావుపేట, ఆగస్టు 5(ప్రజా జ్యోతి)** ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద నీటి పారుదల, రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం, ఎగువ నుంచి వరద తదితర అంశాలపై జిల్లా నీటి పారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఎగువ మానేరు ప్రాజెక్ట్ లోకి ప్రస్తుతం కూడవెల్లి, పాల్వంచ వాగుల నుంచి ఇన్ ఫ్లో లేదని, ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 2 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి మట్టం 1. 6 టీఎంసీల నీరు ఉందని నీటి పారుదల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎగువ మానేరు ప్రాజెక్ట్ లోకి వరద చేరి పూర్తి స్థాయి నీరు నిండే అవకాశం ఉందని, నీటి పారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ప్రాజెక్ట్ పరిధిలోని గ్రామాల రైతులు, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ మత్తడి పారితే పోలీస్, రెవెన్యూ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేసి.. రాకపోకలను నియంత్రించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కలెక్టర్ వెంట సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, ప్రశాంత్, తహసీల్దార్ మారుతి, సర్పంచ్ అర్చన పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**– ఆరేళ్ల తర్వాత వెలువడిన తీర్పు..**

**– అభియోగాలు రుజువని తేల్చిన కరీంనగర్ సెషన్స్ కోర్టు**



**వీణవంక, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):**వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకుడు నరుకుడు ప్రణయ్ హత్య కేసులో నిందితుడు నేదునూరి అనిల్ (తండ్రి శ్రీనివాస్)కు కరీంనగర్ జిల్లా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధిస్తూ బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. 2020లో సంచలనం సృష్టించిన ఈ కేసులో దాదాపు ఆరేళ్ల తర్వాత న్యాయస్థానం తుది తీర్పు ఇవ్వడంతో బాధిత కుటుంబ సభ్యులు ఊరట వ్యక్తం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2020 అక్టోబర్ 20న పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నరుకుడు ప్రణయ్ (తండ్రి: మొగిలి)ను అదే గ్రామానికి చెందిన నేదునూరి అనిల్ దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా నిందితుడిపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం కేసు కరీంనగర్ జిల్లా సెషన్స్ కోర్టులో విచారణకు వచ్చింది. సుదీర్ఘ విచారణ అనంతరం ఇరు పక్షాల వాదనలు, సాక్ష్యాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడు నేదునూరి అనిల్‌పై అభియోగాలు రుజువయ్యాయని నిర్ధారించింది. దీంతో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించింది. దాదాపు ఆరేళ్లుగా కొనసాగుతున్న ఈ కేసుకు కోర్టు తీర్పుతో న్యాయపరంగా ముగింపు లభించింది. ఈ తీర్పు స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, బాధిత కుటుంబానికి న్యాయం జరిగిందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

## మెడికేర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ధర్మారం,ఆగస్టు 5(ప్రజా జ్యోతి):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామంలో మెడికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశం శిబిరాన్ని ప్రారంభించి,గ్రామస్తులు ఇలాంటి ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో సుమారు 100 మంది గ్రామస్తులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సాధారణ ఆరోగ్య సమస్యలతో పాటు రక్తపోటు,మధుమేహం తదితర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజిత్,మెడికేర్ హాస్పిటల్ కోఆర్డినేటర్ బుర్ర మణికుమార్, ఆర్ఎంపీ వైద్యులు కోట మహేందర్, దార వేణికుమార్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.




## వీణవంక అభివృద్ధిపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సమీక్ష



**వీణవంక, ఆగస్టు 5 ( ప్రజాజ్యోతి )**వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. వ్యవసాయం, మిషన్ భగీరథ, విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. సమావేశంలో అధికారుల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, పూర్తి సమాచారంతో సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని, ఇసుక క్వారీలతో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా సాగునీరు అందించడం, కల్వల ప్రాజెక్టు పనులు ప్రారంభించడం, పామాయిల్ సాగును ప్రోత్సహించడం, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో ఆర్వీ ప్రకాష్, తహసీల్దార్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఎస్ఐ జ్యోతి చర్య.. టిప్పర్ స్వాధీనం

**ముస్తాబాద్, ఆగస్టు 5: ( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. బుధవారం (05-08-2026) ముస్తాబాద్ ఎస్ఐ జ్యోతి సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, వెంకట్రావుపల్లి గ్రామ శివారులో అక్రమంగా, దొంగతనంగా ఇసుకను తరలిస్తున్న ఓ టిప్పర్‌ను గుర్తించారు. వెంటనే టిప్పర్‌ను ఆపి తనిఖీ చేయగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు నిర్ధారణ కావడంతో వాహనాన్ని స్వాధీనం చేసుకుని ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి టిప్పర్ డ్రైవర్ బోదాసు సంతోష్, సిద్ధిపేట నివాసిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ జ్యోతి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఎస్ఐ జ్యోతి విజ్ఞప్తి చేశారు.

## కొనరావుపేట మోడల్ స్కూల్‌లో సైబర్ అవగాహన



**కొనరావుపేట, ఆగస్టు. 5(ప్రజాజ్యోతి)** కొన రావుపేట మం డలంలోని మోడల్ స్కూల్‌లో ఎస్సై కె. ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు సైబర్ మోసాల గురించి, వాటి నుండి తప్పించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆన్‌లైన్ మోసాల బారిన పడితే భయపడకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు డయల్ చేయాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## వేములవాడ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోశమ్మ బోనాలు



వేములవాడ,ఆగస్టు5:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆషాడ మాసం సందర్భంగా పోచమ్మబోనా లునిర్వహించారు. భక్తిశ్రద్ధలతో డప్పు వాయిద్యా లతో పోచమ్మకు మహిళలు బోనాలు సమర్పించారు . ఈకార్యక్రమం లోముఖ్యఅతిథిగా ప్రభుత్వవిప్,వేములవాడ శాసనసభ్యుడు ఆది.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు అధిక దిగుబడి రావాలని రైత న్నలు సంతోషంగా ఉండాలని అమ్మవారినికోరుకున్నారు. బోనాలపండుగశుభాకాంక్షల ుతెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ గౌడ కులస్తులు బత్తిని. ఎల్లయ్య గౌడ్, వెంగళ.శ్రీకాంత్ గొల్లపల్లి.వేణు ,విక్కుర్తి. అంజయ్య, రవిచంద్ర గౌడ్, రాము గౌడ్, దేవయ్య గౌడ్, తిరుపతి గౌడ్,గౌడ సంఘం సభ్యులు మ హిళలుపె ద్దసంఖ్యలోఅమ్మవారికి బోనాలు సమర్పించారు.

## ఇంటి తాళం పగులగొట్టి చోరీ.. కేసు నమోదు

ముస్తాబాద్, ఆగస్టు 5: ముస్తాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి రాజు (తండ్రి: బాలయ్య) ఇచ్చిన ఫిర్యాదు మేరకు, గుర్తు తెలియని దుండగులు ఆయన ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఫిర్యాదు ప్రకారం, ఇంట్లోని బీరువాలో ఉన్న 2 గ్రాముల బంగారు ముక్కుపుడకలు, 10 తులాల వెండి ఆభరణాలు, రూ. 2,000 నగదును అపహరించారు. అపహరించబడిన సొత్తు విలువ సుమారు రూ. 17,000గా అంచనా వేయబడింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించి అరెస్టు చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే అపహరించబడిన సొత్తును స్వాధీనం చేసుకునేందుకు దర్యాప్తును వేగవంతం చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



బుగ్గారం, ఆగస్టు 5(ప్రజాజ్యోతి ): బుగ్గారం మండలం వెలుగొండ గ్రామానికి చెందిన కొండపల్లి వెంకటేశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను టీపీసీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు బుధవారం వారి నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన జువ్వాడి కృష్ణారావు, ఆయన మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొని మృతుడికి నివాళులర్పించారు.

# పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుతో రైతుల్లో ఆనందం

-అంచనాలకు మించి దిగుబడులు -
- ఎకరాకు రూ.2 లక్షల వరకు ఆదాయానికి అవకాశం
- మొదటి కోత నిర్వహించిన తుర్కలమద్దికుంట రైతు కీర్తి శ్రీనివాస్



పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 5 ప్రజా జ్యోతి: పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు రైతులకు ఆశాజనక ఫలితాలను అందిస్తూ వ్యవసాయ రంగంలో కొత్త ఆశలను నింపుతోంది. అంచనాలకు మించిన దిగుబడులు, స్థిరమైన ఆదాయం లభిస్తుండటంతో రైతులు ఆయిల్‌పామ్ సాగుపై మరింత ఆసక్తి కనబరుస్తున్నారు. పెద్దపల్లి మండలంలోని తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన రైతు కీర్తి శ్రీనివాస్ బుధవారం తన ఆయిల్‌పామ్ తోటలో మొదటి కోతను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులు మంచి దిగుబడులు సాధిస్తూ ఆశించిన దానికంటే మెరుగైన ఆదాయం పొందుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా ఆయిల్‌పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తూ మొక్కలు, డ్రిప్ సౌకర్యం, ఇతర వ్యవసాయ అవసరాలకు వివిధ రకాల రాయితీలు, సబ్సిడీలను అందిస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం వర్షాధార పంటలపై ఆధారపడకుండా దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్‌పామ్ అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని పెరిగే పంట అని పేర్కొన్న ఆయన, ప్రారంభ సంవత్సరాల్లో తోటల్లో కూరగాయలు, పప్పుజాతి పంటలు, మొక్కజొన్న, పత్తి వంటి అంతర పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. పెద్దపల్లి జిల్లా పరిపాలన ఆయిల్‌పామ్ సాగు చేపట్టే ఒంటరి మహిళా రైతులకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందిస్తోందని తెలిపారు. వారి సాగు ఖర్చులను భరిస్తూ, ఉద్యానశాఖ ద్వారా అందించే సబ్సిడీలను కూడా కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలల ధర టన్నుకు రూ. 23,488గా ఉందన్నారు. సాధారణంగా నాలుగో సంవత్సరం నుంచి మొదటి దిగుబడి ప్రారంభమవుతుందని, ఏడో సంవత్సరం వరకు ఎకరాకు సంవత్సరానికి 6 నుంచి 8 టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం దిగుబడి 10 నుంచి 12 టన్నుల వరకు పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం రైతులు ఎకరాకు సంవత్సరానికి సుమారు రూ. 1.80 లక్షల నుంచి రూ. 2 లక్షల వరకు, అంటే నెలకు సగటున రూ. 15 వేల నుంచి రూ. 20 వేల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. రైతులు ఎలాంటి సందేహాలు లేకుండా ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని, ఇది భవిష్యత్తులో స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయక పంటగా నిలుస్తుందని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు.

# నంది మేడారం సహకార సంఘంలో వన్ మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ పనుల పరిశీలన

ధర్మారం, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న వన్ మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ పనులను బుధవారం సంఘం పాలకవర్గ సభ్యులు పరిశీలించారు. ప్రధానమంత్రి పీఎం--కుసుమ్ (రావీ- ) పథకం కింద, తెలంగాణ రాష్ట్రంలోనే సహకార సంఘం ద్వారా పైలట్ ప్రాజెక్టుగా ఈ సోలార్ ప్లాంట్‌ను నిర్మిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మరియు జిల్లా సహకార అధికారి శ్రీమాల అందించిన సహకారం, మార్గదర్శకాలతో ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు, సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు అంతరాయం లేకుండా విద్యుత్ అందే అవకాశం ఉంటుందని తెలిపారు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా సంఘానికి ఆదాయం సమకూరి, ఆ నిధులతో సంఘ పరిధిలోని రైతులకు మరిన్ని సేవలు, సౌకర్యాలు కల్పించేందుకు వీలుంటుందని వివరించారు. అలాగే రైతులపై విద్యుత్ బిల్లుల భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయిన అనంతరం చుట్టుపక్కల గ్రామాల రైతులకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని, రాష్ట్రంలోనే ఆదర్శ సహకార సంఘ ప్రాజెక్టుగా ఇది నిలుస్తుందని పాలకవర్గ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, డైరెక్టర్లు ఈదుల శివకుమార్ రెడ్డి, దీటి శ్రీనివాస్, మోర కొమురయ్య, సాయి కుమార్, బొడ్డు మల్లయ్య, పాలమాకుల తిరుపతిరెడ్డి, ఎలుక కవిత, దేవి లింగమ్మతో పాటు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## అనాథలైన చిన్నారులకు ఎన్ఆర్ఐ భోజేందర్ రెడ్డి ఆర్థిక సాయం

గొల్లపెల్లి ఆగష్టు 5 ప్రజాజ్యోతి రూ. 10 వేల నగదు అందజేత.. దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి మహేష్, గౌతమి దంపతులు తొమ్మిది నెలల వ్యవధిలోనే మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. సుమారు 35 ఏళ్ల వయస్సు కలిగిన ఈ దంపతుల మరణంతో వారి ముగ్గురు చిన్నారులు అనాథలుగా మారడం గ్రామస్థులను కలచివేసింది. వారికి హర్షిత (15), రిషి (13), రోహన్ (10) అనే ముగ్గురు సంతానం ఉన్నారు. ప్రస్తుతం చిన్నారుల సంరక్షణ బాధ్యతలను వారి అమ్మమ్మ చూసుకుంటున్నారు. ఉండేందుకు సొంత ఇల్లు కూడా లేకపోవడంతో అమ్మమ్మతో కలిసి గుడిసెలోనే జీవనం సాగిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకుడు, ఎన్ఆర్ఐ ఎడమల భోజేందర్ రెడ్డి చిన్నారుల కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్నారు. చిన్నారుల



అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ సాయంగా రూ. 10 వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా చిన్నారుల దయనీయ పరిస్థితిని చూసిన పలువురు గ్రామస్థులు, సేవా సంస్థలు, దాతలు ముందుకు వచ్చి వారి విద్య, పోషణ, నివాసం కోసం తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో శంకరాపేట గ్రామ ఉపసర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి, యువ నాయకుడు అవారి చందు, సామాజిక సేవకులు చౌటపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# సెల్యులైటిస్‌పై జిల్లా వైద్యశాఖ ఫోకస్

**– ప్రజాజ్యోతి కథనంతో స్పందించిన జిల్లా వైద్యాధికారులు**

**– ఇంటింటి సర్వే.. బాధితుల నుంచి రక్త నమూనాల సేకరణ**




**కథలాపూర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** తాండ్రియాల్ గ్రామంలో సెల్యులిటైస్ వ్యాధి కలకలం రేపుతున్న నేపథ్యంలో 'వణుకు పుట్టిస్తున్న సెల్యులిటైస్ వ్యాధి' అనే శీర్షిక ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా వైద్యారోగ్య శాఖ స్పందించింది. బుధవారం జగిత్యాల జిల్లా ఉపవైద్యారోగ్యాధికారి డా. జైపాల్ రెడ్డి బృందం, అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. రచన, వైద్యారోగ్య సిబ్బంది తాండ్రియాల్ గ్రామంలో పర్యటించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వివరాలను నమోదు చేశారు. గ్రామంలో ఎనిమిది మంది అనుమానితుల నుంచి రక్త స్మీర్ నమూనాలు సేకరించి పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించినట్లు ఉప వైద్యారోగ్యాధికారి డా. జైపాల్ రెడ్డి తెలిపారు. సెల్యులిటైస్ బాధితులకు అందుతున్న చికిత్సను పరిశీలించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. గ్రామంలో సెల్యులైటిస్, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణపై వైద్య బృందం అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స తీసుకోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ఫ్యాగింగ్, యాంటీ లార్వల్ చర్యలు, పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయాలని ఆదేశించారు. జ్వర సర్వేను నిరంతరం నిర్వహిస్తూ అనుమానిత కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించాలని సూచించారు. గ్రామంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని వ్యాధి నియంత్రణ చర్యలు కొనసాగిస్తున్నట్లు అంబారిపేట వైద్యాధికారి డా. రచన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కీటకాజనిత వ్యాధుల నియంత్రణ బృందం సూపర్వైజర్ సత్యనారాయణ, హెచ్.ఈ.ఓ శ్రీధర్, శ్రీనివాస్, సర్పంచ్ జంగా శివాని, ఉపసర్పంచ్ జనార్దన్, కార్యదర్శి రవీందర్, ఎంపిహెచ్ఈఓ శ్రీధర్, పిహెచ్ఎన్ చంద్రకళ, ఏఎన్ఏంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి భద్రత, విద్య, సంరక్షణ కల్పించాలి



**–: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**–జిల్లాలోని అనాథ పిల్లలను పూర్తిస్థాయిలో గుర్తించాలి**

**–చదువు మానేసిన పిల్లలను తిరిగి విద్యాభ్యాసానికి చేరువ చేయాలి**

**–సీసీఐ హోమ్‌లలో పిల్లలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**–సమీకృత బాలల సంరక్షణ పథకం అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు–5 ప్రజా జ్యోతి;**
జిల్లాలో ప్రతి చిన్నారికి భద్రత, విద్య, సంరక్షణతో పాటు ప్రభుత్వ పరిరక్షణ సేవలు పూర్తిస్థాయిలో అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమీకృత బాలల సంరక్షణ పథకం అమలుపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలిపలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న అనాథ పిల్లలను పూర్తిస్థాయిలో గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అలాగే దివ్యాంగులు, మానసిక వైకల్యం కలిగిన పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్ (సీసీఐ) హోమ్‌లలో ఉన్న పిల్లలకు అవసరమైన వసతులు, సంరక్షణ, భద్రత కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పిల్లలకు ఎక్కడ ఎటువంటి సమస్య తలెత్తినా వెంటనే స్పందించేలా జిల్లాను మూడు విభాగాలుగా విభజించి పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువు మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి విద్యాభ్యాసంలోకి తీసుకువచ్చేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన పిల్లలకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ కేంద్రాల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారి వివరాలను సేకరించి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ , జువెనైల్ జస్టిస్ బోర్డు (జీజీదీ) పరిధిలోని కేసుల పురోగతి, బాలల గృహాల తనిఖీలు, ఫోస్టర్ కేర్, స్పాన్సర్‌షిప్ పథకాల అమలు, మిస్సింగ్/ఫౌండ్ చిల్డ్రన్ కేసులు, బాలల భద్రత చర్యలపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఫీల్డ్ విజిట్లు క్రమం తప్పకుండా నిర్వహించాలని, అన్ని ఆన్‌లైన్ యాప్‌లలో సమాచారాన్ని ప్రతిరోజూ నవీకరించాలని, పెండింగ్ అంశాలను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. శాఖల మధ్య సమన్వయాన్ని మరింత పెంచి ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతి మండలంలో బాలల సంక్షేమ కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతకు 7 ఏళ్ల జైలు శిక్ష

**–రూ.10,000 జరిమానా విధించిన ఒకటో అదనపు జిల్లా న్యాయమూర్తి జి. సునీత రవీంద్ర రెడ్డిలి గంజాయి అమ్మితే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ హెచ్చరిక**

**జగిత్యాల క్రైమ్, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో నిందితునికి కోర్టు ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. ఈ మేరకు ఒకటో అదనపు జిల్లా మరి యు సెషన్స్ జడ్జి జి. సునీత రవీంద్ర రెడ్డి బుధవారం తీర్పు వెలువరి ంచారు. మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన రావులకరి నితిన్ (21) అనే యువకుడు రాయికల్ మండలానికి చెందిన వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి చుట్టుపక్కల ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. మార్చి 23, 2024న గొర్రపల్లి గ్రామ శివారులో అప్పటి ఎస్సై పి. కిరణ్ కుమార్ వాహన తనిఖీలు చేస్తుండగా, బైక్‌పై వస్తున్న నితిన్ దొరికి పోయాడు. అతడి వద్ద నుంచి 4 కిలోల గంజాయి, సెల్‌ఫోన్, బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్.ఐ కిరణ్ కుమార్, మెట్‌పల్లి సి.ఐ నవీన్ లు శాస్త్రీయ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఫోరెన్సిక్ నివేదికలతో కోర్టులో పక్కాగా చార్జ్‌షీట్ దాఖలు చేశారు. నేరం పూర్తిగా రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితుడిని దోషిగా నిర్ధారించి శిక్ష విధించారు. సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా చేసిన అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా ఉందని, ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# గ్రామ సమస్యపై తక్షణమే స్పందించిన సర్పంచ్



**ఇల్లంతకుంట ఆగస్టు 5(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనికి వెళ్ళే ప్రధాన రహదారి వద్ద వర్షం నీరు నిల్వడంతో బుధవారం రోజు స్థానికులు గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి జేసీబీ పిలిపించి కాల్వ తీసి నీరు పొలాలకు మళ్లించి నీరు నిల్వకుండా చేయించడం జరిగింది దీంతో గ్రామస్తులు సర్పంచ్ చేసిన పనికి హర్షాతిరేకాలు చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్, జీపివో శ్రీనివాస్, వార్డు సభ్యులు లింగంపల్లి అనిల్ కుమార్, గౌడిసెల రజినీకాంత్, యూత్ సభ్యులు బట్టు అనిల్, చిట్యాల సంజిత్, బంగారి రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

